# మారిన ఇల్లెందు నియోజకవర్గ దశ..దిశ


అప్‌గ్రేడ్ అయిన ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రి


బైపాస్‌రోడ్డులో నిర్మించిన ఎఫ్ఎస్‌టీపీ సెంటర్


పట్టణంలోని రోడ్లు

- సీఎం కేసీఆర్ చొరవతో.. మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు
- రూ.315.10 కోట్లతో పట్టణాభివృద్ధి
- మిషన్ భగీరథతో తీరనున్న తాగునీటి కష్టాలు


పట్టణంలోని సెంట్రల్ లైటింగ్


డీఆర్‌సీసీ సెంటర్

ఇల్లెందు, నవంబర్ 10: ఇల్లెందు నియోజకవర్గం అంటే గత పాలకులకు చిన్నచూపు. అరకొర నిధులు విదుల్చుతూ ఇదే అభివృద్ధి అంటూ అరచేతిలో వైకుంఠం చూపారు. నాడు రాష్ట్ర బడ్జెట్‌లో సంవత్సరానికి కేవలం రూ.50లక్షలు మాత్రమే కేటాయించేవారు. దీంతో పల్లెల పరిస్థితి అంతంత మాత్రం కాగా పట్టణాల సంగతి అంతే. నివాస ప్రాంతాలు మురికి కూపాలుగా మారి దుర్గంధం వెదజల్లేది. తాగునీటి కష్టాలు చెప్పనలవి కాదు. వీధి లైట్లు ఎక్కడ వెలుగుతున్నాయో చెప్పడం కష్టం. అంతర్గత రోడ్లు లేక ప్రజల బాధలు వర్ణణాతీతం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందున్న దుర్భర స్థితి.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ముద్ర పట్టణంపై స్పష్టంగా కనపడుతున్నది. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, మున్సిపల్ పాలక వర్గం కృషితో మారుమూల ప్రాంతంలో ఉన్న ఇల్లెందు మున్సిపాలిటీపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనపరిచింది. వార్డుల్లో రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు డ్రైనేజీలను శుభ్రం చేసి చెత్తను ఎప్పటికప్పుడు వాహనాల్లో తరలించడంతో పట్టణం పరిశుభ్రంగా మారింది. బుగ్గవాగు ప్రక్షాళనతో సమీప గృహాలు ముంపునకు గురికావడం లేదు. రూ.315.10 కోట్లు ఖర్చు చేసి పట్టణాన్ని అభివృద్ధి చేశారు. అభివృద్ధి ఎరగని ఇల్లెందు పట్టణం నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నది. పట్టణ రూపురేఖలు మారిపోయాయి. నేడు ఇల్లెందు దశ దిశ మారింది.

60 ఏళ్ల కల ఇల్లెందు బస్‌డిపో. ఎన్నికల సమయంలో డిపో ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రజలకిచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, పువాడ అజయ్‌కుమార్‌లను ఒప్పించారు. రూ.5.50 కోట్లతో బస్‌డిపోను ఏర్పాటు చేసి తన హామీని నిలబెట్టుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా రానున్న రోజుల్లో పట్టణ ప్రజలకు వంద సంవత్సరాలైనా తాగునీటి కష్టాలు రాని పరిస్థితి రాబోతున్నది. పట్టణంలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్, బంజార, అంబేద్కర్ భవన్‌లు, సెంట్రల్ లైటింగ్, మినిట్యాంక్ బండ్, చిల్డ్రన్స్ పార్క్, పట్టణ ప్రకృతి వనాలు, స్కిల్ డెవలప్‌మెంట్, మల్టియుటిలిటీ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీ, ట్యాంకు బండ్ సుందరీకరణ, ఇంటిగ్రేటేట్ మార్కెట్, డిజిటల్ లైబ్రరీ, నర్సరీలు, బస్తి దవాఖానాలు ఇలా అనేక కార్యక్రమాలను దిగ్విజయంగా ఏర్పాటు చేశారు.

**ఎఫ్ఎస్‌టీపీతో పర్యావరణానికి మేలు..**

పర్యావరణాన్ని కాపాడలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టీపీ)ని పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపంలో నిర్మించింది. మానవ వ్యర్థాలతో ఎరువులను తయారు చేసేందుకు రూ.58 లక్షలు వెచ్చించింది. వ్యక్తిగత, ప్రజామరుగు దొడ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను నేరుగా ప్లాంట్‌కు తరలిస్తారు. యంత్రాల్లో డంప్ చేసిన తర్వాత మల వ్యర్థం, నీరు వేర్వేరు అవుతాయి. అనంతరం ఎరువును శుద్ధి చేసి పొడిగా మార్చుతారు. ఆ పోడిని పంట పొలాలకు, కూరగాయల సాగుకు వాడుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

**ఎరువుల తయారీ కేంద్రంతో ఆదాయం..**

పట్టణంలోని తడి, పొడి చెత్తను డంప్ యార్డుకు తరలించి వేరు చేసిన అనంతరం ఎరువుగా మారుస్తున్నారు. ఆ ఎరువును రైతులకు విక్రయిస్తూ మున్సిపాలిటీ తన ఆదాయాన్ని పెంచుకుంటున్నది. రాష్ట్రంలోనే పెద్దదిగా ఇల్లెందు డీఆర్‌సీసీ (డ్రైరీ సైకిల్ కంపోస్ట్ సెంటర్) పేరుగాంచింది.

### ముఖ్యమంత్రి సహకారంతోనే అభివృద్ధి



ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, అజయ్ కుమార్ చొరవతో పట్టణాన్ని ఇంత అభివృద్ధి చేయగలిగాను. పట్టణానికి ఏది అవసరముంటే అది అడగగానే కేసీఆర్ పెద్ద మనసుతో వెంటనే మంజూరు చేశారు. ఇల్లెందు ప్రజల చిరకాల కోరికైన బస్‌డిపోను ప్రారంభించుకున్నాం. ఇప్పటి వరకు ఇల్లెందు పట్టణానికి రూ.315.10 కోట్లు ఖర్చు చేశాం. అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించిన ప్రభుత్వానికి, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు.

**- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్**

### ఎన్నో సంవత్సరాల కల ఇది



ఇల్లెందుకు బస్ డిపో రావాలని ఆరు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నాం. కల నెరవేరింది. చాల సంతోషంగా ఉంది. ఇల్లెందు నుంచి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ లాంటి సుదూర ప్రాంతాలకు రాత్రి పూట వెళ్లాలన్నా, రావాలన్నా చాల ఇబ్బందిగా ఉండేది. డిపో రావడంతో ఆ దూరాలకు ఏ సమయంలోనైనా వెళ్లి వచ్చేందుకు అవకాశం ఉంటుంది. ఈ బస్ డిపో పూర్తి స్థాయిలో ఉపయోగపడాలి.

**పిల్లి శ్రీనివాసరావు, ఎంఈవో, ఇల్లెందు**

### పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో

ఇల్లెందు రూరల్, నవంబర్ 16: మండలంలోని చల్లసముద్రం, ధనియాలపాడు, ఒడ్డుగూడెం, రేపల్లెవాడ తదితర గ్రామ పంచాయతీల్లో పోలింగ్ స్టేషన్, హరితహారం నర్సరీలను ఎంపీడీవో బాలరాజు గురువారం పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల్లోని పోలింగ్ స్టేషన్‌లో టాయ్‌లెట్, మంచినీటి వసతి, మూడు చక్రాల సైకిల్ కోసం ర్యాంపు, విద్యుత్ సౌకర్యం, పోలింగ్ స్టేషన్ పరిధిలో పరిసరాల పరిశుభ్రత తదితర సౌకర్యాలు, సదుపాయాలను పరిశీలించామన్నారు. గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం కావాల్సిన ఎర్ర మట్టి, ఎరువులతో పాటు కావాల్సిన విత్తనాలు, నీటి వసతి, పశువులు నర్సరీ ప్రాంతంలో రాకుండా నివారించే చర్యల పై పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు, సలహాలు చేశామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సబ్ సెంటర్‌ను సందర్శించిన కోమరారం వైద్యురాలు

ఇల్లెందు రూరల్,నవంబర్ 16: మండలంలోని మాణికార్యం సబ్‌సెంటర్‌ను కొమరారం వైద్యురాలు లోహిత గురువారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సబ్‌సెంటర్లను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. రికార్డులను పరిశీలించి అధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. తొలుత ఎల్లాపురం గ్రామంలో నెలలు నిండిన గర్భిణిని పరీక్షించి సలహాలు, సూచనలు చేశారు. పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. నొప్పులు వచ్చిన వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న వైద్యురాలు లోహిత

## 300 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

బయ్యారం, నవంబర్ 16 : బయ్యారం మండలంలోని కిష్టాపురం, కాచనాపల్లి, కొయగూడెం పంచాయతీలకు చెందిన 300 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి మండల అధ్యక్షుడు తాత గణేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరాయి. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కాచనాపల్లిలో వీరికి ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్ గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్ పర్సన్ బిందు కు గ్రామస్తులు స్వాగతం పలికి మహిళలు బొట్టుపెట్టి ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

## కేసీఆర్‌తోనే అభివృద్ధి .. హరిప్రియతోనే సంక్షేమం







ఇల్లెందు: ప్రచారం నిర్వహిస్తున్న మడతా వెంకట్‌గౌడ్, కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ రజిత, టేకులపల్లి: సులానగర్‌లో ఉప సర్పంచ్ బసవయ్య

ఇల్లెందు, నవంబర్ 16: కేసీఆర్‌తోనే అభివృద్ధి, హరిప్రియతోనే సంక్షేమం జరిగిందనే విషయాన్ని ప్రజలు గ్రహించి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్‌ను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడతా వెంకట్ గౌడ్ తెలిపారు. పట్టణంలో గురువారం హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ 24వార్డుల్లో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడారు. మునుపెన్నడూ లేని విధంగా హరిప్రియ నియోజకవర్గానికి రూ.3002.19 కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేర్చారని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుల సహాయ, సహకారంతో ఇల్లెందు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నదన్నారు. కార్యక్రమాల్లో నాయకులు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, ఎస్ రంగనాథ్, ఎంటెక్ మహేందర్, రవిశంకర్, మనోహర్ తివారీ, లాల్‌సింగ్, నెమలి ధనలక్ష్మి, పాలడుగు రాజశేఖర్, సన రాజేశ్, నిఖిల్, మునాఫ్, స్వామినాయక్, విక్కి, బాస శ్రీను, పర్రె శ్రీను, వైస్ చైర్మన్ జానీ, కౌన్సిలర్‌లు గిన్నారపు రజిత, కొక్కు నాగేశ్వరరావు, జెకె శ్రీను, సాముల మాధవి, సందా బిందు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, నవంబర్ 16: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల,గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం ప్రేగళ్లపాడులో రైతుబంధు సమితి మండల కన్వీనర్ లక్కినేని శ్యామ్ బాబు, సులానగర్‌లో ఉప సర్పంచ్ ఉండేటి బసవయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా రమేశ్‌నాయక్, బర్మవత్ శివ కృష్ణ, కణికి రమాదేవి, జాటోత్ నరేశ్, బోడ రమేశ్, కుమ్మరి కిరణ్, సురేశ్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.